WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

ANN తెలుగు

మహా పత్రిక

మెదక్

01-11-2024 | శుక్రవారం, హైదరాబాద్

సంగారెడ్డి - సిద్దిపేట



## ట్రాఫిక్ గాలికి.. వసూళ్లకు పరుగులు..

- నగరంలో ఎక్కడికక్కడే నిలుస్తున్న ట్రాఫిక్
- సమస్య పరిష్కారంపై ట్రాఫిక్ పోలీసుల దృష్టేది?

02

# కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలి

- తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దు
- కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**మహా, హుస్నాబాద్ రూరల్:**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పత్తిని విక్రయించి మద్దతు ధరను పొందాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూ చించారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లోని ఆర్కే జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ మనుచౌదరితో కలిసి మంత్రి ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యంతో రైతులకు నష్టం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 322 కేంద్రాల్లో వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని కోరారు. పత్తిలో తేమ శాతం 8లోపు ఉంటే మద్దతు ధర రూ.7500 లభిస్తుందని, రైతులు తొందరపడి తక్కువ ధరకు పత్తిని విక్రయించి నష్టపోవద్దని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా చూసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్లు చెప్పారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా నాయకులు మద్దతుగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మిల్లర్ల కేటాయింపులు జరుగలేదన్నారు. జీరో డ్యూటీ ఉండి ప్రభుత్వానికి మంచిగా చెల్లించిన వారికే కేటాయింపు చేస్తామని తెలిపారు. మిల్లర్ల కేటాయింపుతో పాటు 6070శాతం మంచిగా చెల్లించిన వారికి 10శాతం బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చి అవకాశం కల్పిస్తున్నామన్నారు. డిఫాల్ట్ ఉన్న మిల్లర్లకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కేటాయించడం లేదని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకటట్, సింగిల్ విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, వైస్‌చైర్మన్ అయిలేని అనిత, సీసీఐ అధికారులు ఉన్నారు.



ఇంటి ముందు ముగ్గువేస్తున్న వారిపైకి

## దూసుకెళ్లిన కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు..

**మహా, మధ్యప్రదేశ్ :**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఇండోర్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇంటి ముందు ముగ్గు వేస్తున్న ఓ బాలిక, మహిళపైకి దూసుకెళ్లింది. సోమవారం ఉదయం రద్దీగా ఉన్న ఓ వీధిలో ఇంటి ముందు 14 ఏళ్ల బాలిక, 21 ఏళ్ల మహిళ ముగ్గు వేస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా వచ్చిన కారు.. అదుపుతప్పి వీరిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటన అనంతరం డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో బాలిక, మహిళకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.




ప్రైవేట్ ట్రావెల్ బస్సు

## ఢీకొని వ్యక్తి మృతి..

జీడిమెట్లలో ఘటన

**మహా, హైదరాబాద్ :** ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జీడిమెట్ల పరిధి షాపూర్‌నగర్ చౌరస్తాలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రహదారి దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పాదచారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.



# పండుగపూట విషాదం..

## హై టెన్షన్ వైర్ తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

**మహా, హైదరాబాద్ :**

వెలుగులు నింపాల్సిన దీపావళి పండుగ వారి కుటుంబంలో చీకట్లను మిగిల్చింది. దీపాల పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఆశపడ్డ వారికి తీవ్ర నిరాశే మిగిలింది. వివరాల్లోకి వెళ్తే.. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. ఈ విషాదకర సంఘటన అంబర్‌పేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దీపావళి పండగ సందర్భంగా లైటింగ్ ఏర్పాటు చేస్తుండగా, ఇంటి పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ వైర్ తగిలి అభి(14) అనే బాలుడి శరీరం పూర్తిగా కాలిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, అభి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కుల గణన కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం: మంత్రి పొన్నం



**మహా, హైదరాబాద్ :**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. దేశంలో మొదటిసారి సమగ్ర కుల గణన ప్రక్రియ ఈనెల 6 వ తేదిన ప్రారంభమవుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర సర్వే సక్రమంగా జరిగి భవిష్యత్‌లో అందరికి సమ న్యాయం జరిగేలా అందరు సహకరించాలన్నారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా గ్రామీణ ప్రాంతాలలో అధికారులకు సహకరించాలని సూచించారు. 150 ఇళ్లకు అధికారుల బృందం సమగ్ర సమాచార సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలన్నారు.